వైభవంగా ఉగాది వేడుకలు

దుండిగల్ : నిజాంపేటలోని అభయాంజనేయస్వామి ఆలయంలో జరిగిన పంచాంగ శ్రవణంలో పాల్గొన్న పురప్రముఖులు

దుండిగల్ : ప్రగతినగర్‌లోని సుందరయ్యభవన్‌లో ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న జనవిజ్ఞానవేదిక, లైఫ్ చారిటబుల్‌ట్రస్ట్ ప్రతినిధులు

దుండిగల్, ఏప్రిల్ 9 : తెలుగు నూతన సంవత్సరాది 'ఉగాది' వేడుకలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో మంగళవారం ఘనంగా జరిగాయి. శ్రీశోభకృతనామ సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, శ్రీక్రోధి నామ సంవత్సరాదికి స్వాగతం తెలుపుతూ ప్రజలు పూజలు చేశారు. ఆలయ పూజారులు పంచాంగ శ్రవణం చేయగా, పురప్రముఖులు శ్రద్ధగా ఆలకించారు. ప్రముఖులను కలిసిన ప్రజలు వారికి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. గండిమైసమ్మలోని మేడ్చల్ జిల్లా తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో పెద్దసంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు శంభీపూర్‌రాజును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నిజాంపేట్ పురప్రముఖులు శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. ప్రగతినగర్‌లోని సుందరయ్యభవన్‌లో జనవిజ్ఞానవేదిక, లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పచ్చడి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూల్‌డ్రింక్స్ వద్దు, సహజపానీయాలే ముద్దు అంటూ ప్రచారం నిర్వహించారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 9 : కూకట్‌పల్లి పరిసర ప్రాంతాల్లో ఉగాది వేడుకలు వైభవంగా జరిగాయి. శ్రీక్రోధి నామ సంవత్సరం సందర్భంగా కేపీహెచ్‌బీ కాలనీ, బాలాజీనగర్, కూకట్‌పల్లి డివిజన్‌లోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఆయా ప్రాంతాల్లోని ఆలయాల్లో ఉగాది పచ్చడిని తయారుచేసి భక్తులకు పంపిణీ చేశారు. ఉగాది సందర్భంగా నూతన సంవత్సరం పంచాంగ శ్రవణం వైభవంగా సాగింది. దేవాలయాల ప్రాంగణాలలో నిర్వహించిన పంచాంగ శ్రవణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యేడాది జరిగే మంచి పరిణామాలు, ఆదాయ వ్యయాలు, రాజ్యపూజ్యం, అవమానాలను తెలుసుకున్నారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు..

ఉగాది సందర్భంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేటర్లు మందడి శ్రీనివాస్‌రావు, పగుడాల శిరీషాబాబురావు, పండాల సతీశ్ గౌడ్, ముద్దం నర్సింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, జూపల్లి సత్యనారాయణ ఉగాది సందర్భంగా పూజలు చేశారు. ఆయా కాలనీలలో జరిగిన ఉగాది వేడుకల్లో కార్పొరేటర్లు పాల్గొనగా ప్రజలు వారికి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..

కూకట్‌పల్లి కాంగ్రెస్ కార్యాలయంలో ఉగాది వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో ఇన్‌చార్జి బండి రమేశ్, శేరి సతీశ్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, వేణు, కృష్ణరాజ్‌పుత్, జి.వెంకటేశ్వర్‌రావు, గాలి బాలాజీ, కొప్పిశెట్టి దినేశ్ కుమార్, మేకల మైకల్, పుష్పారెడ్డి, గంధం రాజు, రాజేందర్, ప్రసన్న కుమార్, కిట్టు, చున్నూ పాషా, శ్రీధర్, రాము, టింకు ఉన్నారు.

ఓల్డ్‌బోయిన్‌పల్లిలో..

బాలానగర్, ఏప్రిల్ 9 : ఉగాది సందర్భంగా ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌లో బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఓల్డ్‌బోయిన్‌పల్లి చౌరస్తా సమీపంలో నిర్వహించిన కార్యక్రమానికి కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ హాజరయ్యారు. ఉగాది పచ్చడి పంపిణీ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. శాంతి నికేతన్‌కాలనీలో రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద పిట్ల రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పచ్చడి పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్పొరేటర్ కార్యాలయంలో వేడుకలు

ఆల్విన్ కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ కార్యాలయంలో ఉగాది వేడుకలు బుధవారం నిర్వహించారు. ఉగాది పచ్చడిని పార్టీ నాయకులు, కాలనీ వాసులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రామకృష్ణ గౌడ్ , నాయకులు పాల్గొన్నారు. రాజీవ్ గాంధీ నగర్ బస్తీ కమిటీ సభ్యులు కార్పొరేటర్‌ను ఆయన కార్యాలయంలో కలిసి పలు సమస్యలను విన్నవించారు. - మియాపూర్, ఏప్రిల్ 9

కేపీహెచ్‌బీ కాలనీలో పంచాంగ శ్రవణంలో భక్తులు

కాంగ్రెస్ కార్యాలయంలో వేడుకల్లో బండి రమేశ్, సతీశ్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, వేణు, దినేశ్ కుమార్, బాలాజీ, వెంకటేశ్వర్‌రావు, మేకల మైకల్, చున్నూపాషా, కాంగ్రెస్ నాయకులు



దుండిగల్ : గండిమైసమ్మలోని తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు ఉగాది శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

కేపీహెచ్‌బీ కాలనీ : ఎమ్మెల్యే కృష్ణారావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, అవుల రవీందర్‌రెడ్డి, పండాల సతీశ్‌గౌడ్



బాలానగర్ : పచ్చడి పంపిణీ కార్యక్రమంలో కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్

కృష్ణుడి జీవితం సందేశాత్మకం

జగద్గిరిగుట్ట,ఏప్రిల్ 9 : సాటి మానవులపై ప్రేమ, సహనంతో మెలగాలనే శ్రీకృష్ణుడి జీవితం నేటి సమాజానికి మార్గదర్శనమని ఎమ్మెల్యే వివేకనాంద్ అన్నారు. రంగారెడ్డినగర్ డివిజన్ వెంకట్రామిరెడ్డినగర్ సీతారామాంజనేయ ఆలయంలో మంగళవారం మహాకృష్ణ మహామంత్రోచ్చారణ జరిగాయి. కార్యక్రమానికి అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పూజలు చేశారు. కార్యక్రమంలో ఒడిస్సా ఆసోసియేషన్, ఆలయ నిర్వాహకులు కనకరాజు, సతీశ్, రమేశ్, సత్యరంజన్ పాల్గొన్నారు.

పంచాంగం శ్రవణం కార్యక్రమంలో శ్రీమాన్ పెద్దింటి వెంకటభాస్కర సత్యనారాయణ

నృత్య ప్రదర్శనలు చేస్తు అలరిస్తున్న కళాకారులు

చలివేంద్రంతో బాటసారులకు ఊరట

చలివేంద్రం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు

మియాపూర్ , ఏప్రిల్ 9 : బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదపడతాయని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. మానవసేవయే మాధవసేవగా భావించి వ్యాపార, వాణిజ్య సంస్థల వారు సహకారం అందించాలన్నారు. హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని ఉషా ముళ్లపూడి కమాన్ వద్ద క్షత్రియ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావుతో కలిసి ఎమ్మెల్యే గాంధీ బుధవారం ప్రారంభించారు. క్షత్రియ అసోసియేషన్ వారు ప్రధానరహదారిపై చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

మోతీనగర్ గ్రేవియన్స్ సెల్ సభ్యుడు రమేశ్ అయ్యంగార్ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం మోతీనగర్, కబీర్‌నగర్‌లో ఉగాదిని పురస్కరించుకుని చలివేంద్రం ఏర్పాటు చేశారు. సనత్‌నగర్ పెట్రోలింగ్ పోలీసులు చలివేంద్రాన్ని ప్రారంభించారు. అయ్యంగార్ మాట్లాడుతూ.. ప్రతిఏటా వేసవిలో ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నానని తెలిపారు.

- అల్లాపూర్, ఏప్రిల్ 9

డివైడర్‌ను ఢీకొట్టిన లారీ.. తప్పిన ప్రమాదం

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 9 : లారీ డివైడర్‌ను ఢీకొట్టిన ఘటన కేపీహెచ్‌బీ కాలనీ పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం ఉదయం 2 గంటల సమయంలో గూడ్స్ లారీ (టీఎస్ 08 యు.ఎస్. 5868) మియాపూర్ నుంచి కేపీహెచ్‌బీ కాలనీ వైపునకు వెళ్తున్నది. హైదర్‌నగర్ మైసమ్మ టెంపుల్ సమీపంలోకి రాగానే .. ముందుగా వెళ్తున్న వాహనాన్ని తప్పించేక్రమంలో అదుపు తప్పడంతో మెట్రో పిల్లర్ క్రింద రోడ్డు డివైడర్‌ను లారీ ఢీకొట్టింది. ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదు. ఘటన జరిగిన వెంటనే పోలీసులు అక్కడికి చేరుకోగా.. లారీ డ్రైవర్ పరారయ్యారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హైదర్‌నగర్ మైసమ్మ టెంపుల్ వద్ద డివైడర్‌ను ఢీ కొట్టిన లారీ

చంద్ర రాజేశ్వరరావు వర్ధంతి

భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) మాజీ జాతీయ ప్రధానకార్యదర్శి కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 30వ వర్ధంతిని మంగళవారం కొండాపూర్‌లోని సీఆర్ ఫౌండేషన్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, సీఆర్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు సురవరం సుధాకర్ రెడ్డి, ఫౌండేషన్ అధ్యక్షులు, సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ, సీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి చెన్నంనేని వెంకటేశ్వరరావు, సీఆర్ ఫౌండేషన్ కోశాధికారి చెన్నకేశవరావు విచ్చేసి సీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వృద్ధాశ్రమ వాసులు పాల్గొన్నారు. - మాదాపూర్, ఏప్రిల్ 9

అన్నమయ్యపురంలో..

మాదాపూర్, ఏప్రిల్ 9 : ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం అన్నమయ్యపురంలోని అన్నమాచార్య భావనా వాహినిలో శ్రీమాన్ పెద్దింటి వెంకట భాస్కర సత్యనారాయణాచార్యులు పంచాంగ శ్రవణాన్ని చెప్పడం జరిగింది. ద్వాదశ రాశులకు వార్షిక రాశిఫలాలు, గ్రహ గమనం, గ్రహణ విశేషాలు, సంవత్సర విశిష్టతలు తెలియజేశారు. అనంతరం భాస్కరా కూచిపూడి డ్యాన్స్ అకాడమీ గురువు సాత్విక, శిష్యులు నృత్య ప్రదర్శనలు చేసి ఆకట్టుకున్నారు. పద్మశ్రీ, డాక్టర్ శోభరాజు కళాకారులకు శాలువా కప్పి జ్ఞాపికలను అందజేసింది. శ్రీ అన్నమయ్య సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి మంగళ హారతి అందించి ప్రసాద వితరణ గావించారు.

పండుగ పూట.. నీళ్లు బంద్ చేశారు

అందె నర్సింహ

మియాపూర్ , ఏప్రిల్ 9 : పండుగ పూట తాగునీరు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేశారని హైదర్‌నగర్ డివిజన్ హెచ్ఎంటీ శాతావాహన నగర్ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అందె నర్సింహ ఆవేదన వ్యక్తం చేశారు. రోజు విడిచి రోజు నీటి విడుదలలో భాగంగా బుధవారం రావాల్సిన్నా.. పైపులైన్ మరమ్మతుల పేరిట ఆపేశారన్నారు. ఉగాది రోజు నీటి సరఫరాను బంద్ చేయటం అధికారులకు ఏమాత్రం సరికాదన్నారు. మరమ్మతులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాల్సి ఉండగా.. ఎందుకు జాప్యం చేశారని ప్రశ్నించారు. గురువారం నీటి విడుదల ఉండనందున తిరిగి శుక్రవారం వరకు ఎలా ఉండగలుగుతారన్నారు. వేసవి నేపథ్యంలో అధికారులు ముందస్తు ప్రయత్నాలను అత్యంత పకడ్బందీగా చేయకపోవటం వల్లే ప్రజలకు తాగునీటి పరంగా ఇబ్బందులు నెలకొన్నాయని, ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను నర్సింహ కోరారు.

చెరువులు, కుంటలను కాపాడుకోవాలి

కుత్బుల్లాపూర్ మండల చెరువుల పరిరక్షణ కమిటీ

షాపూర్‌నగర్‌లో సమావేశమైన కుత్బుల్లాపూర్ మండల చెరువుల పరిరక్షణ కమిటీ ప్రతినిధులు

దుండిగల్, ఏప్రిల్ 9 : ప్రజల నీటి అవసరాలను తీర్చుకోవడంతో పాటు భవిష్యత్ తరాలు నీటి సమస్య లేకుండా జీవించాలంటే నగరం చుట్టుపక్కల చెరువులు, కుంటలను కాపాడుకోవడం ఒక్కటే మార్గమని కుత్బుల్లాపూర్ మండల చెరువుల పరిరక్షణ కమిటీ అభిప్రాయపడింది. మంగళవారం గాజుల రామారం సర్కిల్, సూరారం డివిజన్ పరిధిలోని షాపూర్‌నగర్‌లో జరిగిన సమావేశంలో కమిటీ ఈ మేరకు నిర్ణయం తీసుకున్నది. భూగర్భ జలాలను పెంపొందించేందుకు చెరువుల్లోని పూడికతీత పనులు చేపట్టడం, ఇంకుడుగుంతల నిర్మించడంపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రభుత్వం ఈ సమస్యపైనా స్పందించేలా పని చేద్దామన్నారు. చెరువుల పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేసేలా కార్యాచరణ రూపొందిస్తామన్నారు. మేధావులు, యువకులు,ప్రజలు స్వచ్ఛందంగా తమతో కలిసి రావాలని కోరారు. కార్యక్రమంలో కమిటీ నాయకులు ఉమామహేశ్, కోలా రవీందర్ ముదిరాజు, అశోక్‌రెడ్డి, యాకయ్య, రాజు,హరినాథ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో ..

ఉగాది పండుగను పురస్కరించుకొని మంగళవారం ఎర్రవల్లిలోని ఫాంహౌస్‌లో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భాస్కర్ యాదవ్ , నాయకులు రఘుపతిరెడ్డి, సుదర్శన్, హరత్‌రెడ్డి, మహేందర్, రాజిరెడ్డి, మహిపాల్ రెడ్డి , తదితరులు కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే.. మేడ్చల్ మాజీ ఎంపీపీ పద్మజగన్‌రెడ్డి దంపతులు, తదితరులు మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసి శాలువాతో సత్కరించారు.

- మేడ్చల్, ఏప్రిల్ 9

శీతలపానీయాలతో ఆరోగ్య సమస్యలు..

చర్లపల్లి, ఏప్రిల్ 9 : జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సామాజిక బాధ్యతగా శీతలపానీయాలు తాగడంవల్ల వచ్చే ఆరోగ్య సమస్యలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నామని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా కమిటీ అధ్యక్షుడు నాగరాజు, కుషాయిగూడ ట్రాఫిక్ ఎస్సై ప్రభాకర్‌లు పేర్కొన్నారు. మేడ్చల్ జిల్లా జనవిజ్ఞాన వేదిక, జనవిజ్ఞాన వేదిక కాప్రా, మల్కాజిగిరి, కీసర కమిటీల ఆధ్వర్యం లో మంగళవారం ఈసీఐఎల్ చౌరస్తాలో శీతలపానీయాలకు వ్యతిరేకంగా ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేసవిలో చల్లదనం కోసం శీతలపానీయాలు సేవించడంతో పలు ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, ప్రతి ఒక్కరు ఇంట్లో తయారు చేసుకునే సహజ సిద్ధ పానీయాలు, పండ్ల జ్యూస్‌లు, షర్బత్‌లు సేవించాలని సూచించారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శీతలపానీయాలకు వ్యతిరేకంగా సహజసిద్ధ పానీయాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు శ్రీనివాస్, జెన్ని, శేషు, దుర్గాచారి, బసవపున్నయ్య, సోమయ్యచారి, వెంకయ్య, నాగేశ్వర్‌రావు, కరుణాకర్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, శివప్రసాద్, తాహీర్‌షేక్, చౌదరి, శ్రావణ్, నర్సింహులు పాల్గొన్నారు.

ఈసీఐఎల్ చౌరస్తాలో శీతలపానీయాలకు వ్యతిరేకంగా సహజ సిద్ధ పానీయాలు తాగాలని కోరుతూ ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న ప్రతినిధులు

బీజేపీని ఓడించాలి..

భూపతి వెంకటేశ్వర్లు

సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ ప్రజా సాంస్కృతిక రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు

చర్లపల్లి, ఏప్రిల్ 9 : రాజ్యాంగం ప్రజలను ఐక్యం చేసేందుకు ప్రయత్నిస్తుంటే ..మనువాదం ప్రజలను చీల్చేందుకు ప్రయత్నిస్తుందని తెలంగాణ ప్రజా సాంస్కృతిక రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ కమలానగర్‌లోని తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ప్రతినిధి గొడుగు యాదగిరి రావు, జయప్రకాశ్‌ల ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన 'పంచాంగ శ్రవణం కన్న రాజ్యాంగ పఠనం మిన్న' అనే అంశంపై చర్చ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉగాది పండుగ ప్రకృతి పరమైన పండుగ అని కొందరు అంటుండగా.. మనువాద ప్రతినిధులు మాత్రం పంచాంగ శ్రవణం పేరుతో ప్రజల్లో మూఢ నమ్మకాలను పెంచేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగం ప్రసాదించిన రిజర్వేషన్లను తొలగించేందుకు ప్రయత్నించడంతో పాటు ఉద్యోగ అవకాశాలు లేకుండా చేస్తున్నదని, వచ్చే ఎన్నికల్లో బీజేపీని ఓడించాలన్నారు. అనంతరం రాజ్యాంగ పీఠికపై ప్రతిజ్ఞ చేసి..ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రచయితలు శ్రీమన్నారాయణ, నర్సింహారావు, సావిత్రి, కర్రె మల్లేశం, ప్రసాద్‌బాబు, జయరాజు, సురేశ్‌లు ప్రసంగించి కవితలు వినిపించారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు కోమటి రవి, లక్ష్మయ్య, పీపీ చారి, శివరామకృష్ణ, చంద్రశేఖర్, శివన్నారాయణ, శారద, గోవిందర్‌రావు, గగన్‌కు మార్, నర్సింహారావు, ఉన్నికృష్ణన్, వెంకటేశ్వర్‌రావు, రషీద్, రాజమల్లు, బాలు, మల్లేశం, రుక్కయ్య, కృపాసాగర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.